మేధావుల ప్రశంలందుకున్న 'మిస్టర్ మేధావి'

జాతీయ అవార్డుగ్రహీత, కథను చెప్పడంలో నేర్పరి దర్శకమేధావి 'ఖో, ఖో, మిస్సమ్మ' వంటి చిత్రాల దర్శకుడు నీలకంఠ దర్శకత్వంలో యూత్‌స్టార్ రాజా క్యూట్‌గర్ల్ జెనీలియా హీరోహీరోయిన్లుగా నటించిన సినిమా మిస్టర్ 'మేధావి'. లైఫ్ స్టైల్ ఆర్ట్ పతాకంపై సీనియర్ రాజకీయవేత్త దొడ్డలూరి రామారావు నిర్మించిన ఈ సినిమా ఇటీవల విడుదలై ప్రేక్షకుల రివార్డులతో పాటు మేధావుల ప్రశంసలందుకుంటోంది. ఈ సందర్భంగా ప్రముఖ సాంస్కృతిక సంఘసేవాసంస్థ 'కళానిలయం' ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని 'సుందరయ్య' కళావిజ్ఞాన కేంద్రంలో ఈ చిత్ర యూనిట్‌కు ఘనంగా 'అభినందన సభ' జరిగింది. ఈ కార్యక్రమంలో చిత్ర దర్శకుడు నీలకంఠ, హీరో రాజా, సంగీతదర్శకుడు చక్రి, నిర్మాత దొడ్డలూరి రామారావులతో పాటు వివిధ రంగాలకు చెందిన మేధావులు పాల్గొని అభినందనలు తెలియజేశారు. ప్రముఖ పోలీస్ అధికారి గోపీనాధ్‌రెడ్డి (ఐ.పి.యస్) జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈయన మాట్లాడుతూ ఇది ఒక వినూత్న చిత్రం, ఇలాంటి చిత్రానికి దర్శకత్వం వహించిన నీలకంఠ నిజమైన 'మిస్టర్ మేధావి' అని అన్నారు.

ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర పశుసంవర్ధకశాఖామాత్యులు మందలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ 'మంచి చిత్రాలు లేని ఈ కాలంలో ఎడారిలో ఒయాసిస్‌లాంటిది ఈ చిత్రం. నిర్మాత నిజంగా అభినందనీయులు అని అన్నారు. గౌరవ అతిథిగా పాల్గొన్న హీరో వేణు మాట్లాడుతూ 'నీలకంఠ కోసం ఈ కార్యక్రమానికి వచ్చాను. నీలకంఠకు నాకు ఉన్న అనుబంధం ఒకే కుటుంబంలోని వ్యక్తుల మధ్య అనుబంధంలాంటిది' అన్నారు.

నటులు, 'మా' కార్యదర్శి మల్లికార్జునరావు మాట్లాడుతూ 'వ్యాపార అంశాలను పక్కన పెట్టి సమాజం కోసం ఈ చిత్రాన్ని నిర్మించిన నిర్మాత, దర్శకులు నిజంగా ప్రశంసనీయులు అని చెప్పారు. 'సంతోషం' పత్రికాధినేత సురేష్ కొండేటి మాట్లాడుతూ 'నీలకంఠ నాకు మంచి స్నేహితుడు. నీలకంఠకు ఒక మంచి కమర్షియల్ హిట్ రావాలి' అని అన్నారు. చిత్ర దర్శకుడు నీలకంఠ మాట్లాడుతూ 'ఇంతమంది మేధావుల అభినందలందుకుంటున్న ఈ చిత్రానికి దర్శకత్వం వహించినందుకు ఆనందంగా ఉంది. సభకు విచ్చేసిన పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. చిత్ర హీరో రాజా మాట్లాడుతూ 'ఈ చిత్రంలో హీరోగా నటించే అవకాశం రావడం నా అదృష్టం. ఈ చిత్రాన్ని అభినందించడానికి ఈ సభకు వచ్చినవారందరికీ కృతజ్ఞతలు' తెలిపారు. కళా నిలయం చైర్మన్ పి. రామచంద్రారెడ్డి, మాజీ ఎం.పి పి.వి. రాజేశ్వరరావు, జ్యోతిష్య చూడామణి ఈమ్మగంటి పద్మాకారాణి, ప్రముఖ న్యాయవాది శ్రీమతి వెంకటేశ్వరి, సాహిత్యరత్న డా॥మంగళగిరి ప్రమీలాదేవి, లయన్ నటరాజ్ వంటి పెద్దలు పాల్గొన్న ఈ సభకు 'కళానిలయం' సురేంద్ర వ్యాఖ్యాతగా వ్యవహరించారు. సభకు విచ్చేసిన అతిథులను, చిత్ర యూనిట్‌ను సాంస్కృతిక సంస్థ 'కళానిలయం' వారు మెమెంటోలతో శాలువాలతో ఘనంగా సత్కరించారు.

Form IV (See Rule 8)

Statement about ownership and other particulars of SANTOSHAM

1. Place of Publication	:	Plot C-14, Site-1, Film Nagar Jubilee Hills, Hyderabad - 500 033
2. periodicity of its Publication	:	Weekly
3. Printers Name	:	**SURESH KONDETI**
Whether Citizen of India	:	Yes
If Foreigner, State the country of Origin	:	-
Address	:	Plot C-14, Site-1, Film Nagar Jubilee Hills, Hyderabad - 500 033
4. Publishers Name	:	**S.K. PUBLICATIONS**
Whether Citizen of India	:	Yes
If Foreigner, State the country of Origin	:	-
Address	:	Plot C-14, Site-1, Film Nagar Jubilee Hills, Hyderabad - 500 033
5. Editors Name	:	**SURESH KONDETI**
Whether Citizen of India	:	Yes
If Foreigner, State the country of Origin	:	-
Address	:	Plot C-14, Site-1, Film Nagar Jubilee Hills, Hyderabad - 500 033
6. Name Address of Individuals Who own the News Papers & Partners or Shareholders holding more than one percent of the total capital	:	**S.K. PUBLICATIONS** Plot C-14, Site-1, Film Nagar Jubilee Hills, Hyderabad - 500 033

Suresh Kondeti hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

For **S.K. PUBLICATIONS**
Sd/- Suresh Kondeti
Publisher

Date: March 1, 2008

పోస్టు ద్వారా చలనచిత్ర విద్య

Regd.No. 3251 2007

'బ్లాక్ అండ్ వైట్' సినిమాల నుండి 'వెట్‌ఫిల్మ్'ల వరకు రూపాంతరం చెందిన / చెందుతున్న సినీ రంగానికి సరిపోయే 'యువ' సినీ ప్రొఫెషనల్స్‌ను అందించడమే ధ్యేయంగా 'యంగ్ అండ్ ఎనర్జెటిక్' టీమ్‌తో ప్రారంభించబడిన సంస్థ 'ఎరైట్' ఫిల్మ్ అకాడమీ ఇండియాలో మొట్టమొదటి సారిగా పూణే ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్ సిలబస్‌తో సినీ/ టి.వి. ప్రొఫెషనల్స్ చేత నిర్వహించబడుతున్న కరస్పాండెన్స్ కోర్సులు

కోర్సులు: సినిమా / టి.వి / షార్ట్‌ఫిల్మ్, నటన / దర్శకత్వం / నిర్మాణం/ క్రియేటివ్ స్క్రిప్ట్ రైటింగ్

ఉచిత వివరాలకు మీ పూర్తి చిరునామాతో కార్డు / SMS e-mail పంపించండి.

Director: ELITE FILM ACADEMY
4-97, Nedunchezhiyan Street, M.A.Nagar,
Red Hills, Chennai - 600052, Mobile 09840360397
e-mail elitefilmacademy.@gmail.com